# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 04 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


సావిత్రి బాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



3

## సంక్రాంతిలోపు డబుల్ బెడ్ రూమ్

# ఇండ్ల పంపిణీకి చర్యలు

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, జనవరి 3(నినాదం న్యూస్):** సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,లి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా

# రోడ్ల పనులు చేపట్టాలి

### అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**కొడంగల్, జనవరి 3 (నినాదం న్యూస్):** ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యల తలెత్తకుండా రోడ్ల పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గంలో పంచాయత్ రాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో కోడంగల్ లోని కాడ ప్రత్యేక అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం పరిధిలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణాలకై 2 వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రోడ్లు వేసే క్రమంలో మిగతా2లో

## సీఎం రేవంత్ రెడ్డితోనే..

# అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

2లో



## మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో చంద్రకళ



వివరాలు 2లో





## ప్రజా అవసరాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రోడ్ల పనులు చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి..)

మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను ముందస్తుగానే తొలగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు పనులు చేపట్టే క్రమంలో సంబంధిత శాఖల అధికారులతో సంప్రదించుకొని సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నిర్లక్ష్యం వహించకుండ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంజూరు అయిన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు గదులు, ప్రహరి గోడలు, అంగన్వాడి భవనాల పనులను వేగవంతంగా చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే మంజూరు అయ్యి పనులు చేపట్టని వాటికీ సోమవారం నుండి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి. కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి. పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి. ఆర్ అండ్ బి ఎస్ఇ సంజీవ రెడ్డి. పబ్లిక్ హెల్త్ ఇఇ ప్రభాకర్ రెడ్డి. విద్యుత్ శాఖ ఎస్ఇ నీలవతి. మిషన్ భగీరథ ఇఇ చల్మా రెడ్డి. ఇడబ్ల్యుఐడిసి ఇఇ రాం కుమార్. ఇంజినీరింగ్ విభాగం డిఇ, ఇఇ లు పాల్గొన్నారు.

## స్త్రీవిద్య కోసం సావిత్రిబాయిపూలే సేవలు మరువలేనివి

- బీసీ సంఘం మండల అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్



**మహేశ్వరం, జనవరి 3 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండల కేంద్రంలో మండల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సామాజిక సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్ మరియు నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాల రూపకర్తని అన్నారు. భర్త జ్యోతిరావు ఫులేతో పాటు ఆమె బ్రిటిష్ పాలనలో భారతదేశం లో మహిళల హక్కుల అభివృద్ధి ముఖ్యపాత్ర పోషించిందన్నారు. సావిత్రిబాయి పూలే గారు గొప్ప కవి అని అలాగే సంఘసంస్కర్త అని, అణగారిన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. భారతదేశంలో మహిళల కోసం ఆమె పాటుపడిన కృషిని ఎప్పటికీ మర్చిపోలేని అన్నారు. బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



**మహేశ్వరం, జనవరి 3 (నినాదం న్యూస్):** సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం శిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేకు ప్రత్యేక స్వాగతం పలుకుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. స్వామివారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలని పలు అభివృద్ధి భూమి పూజ శంకుస్థాపన పనులను ప్రారంభించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు ఉచిత కరెంటు, సంక్షేమ ఫలాలు అందించేలా రాజకీయ నాయకులు గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రజా సమక్షం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ యేట ఏప్రిల్ లో జరిగే బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సీతారామచంద్ర స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. జాతర లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మురుకుదొడ్లు నిర్మాణం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు.

సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత అధికారులదని అన్నారు. రైతు ఆనందంగా ఉన్నారంటే పథకాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఈ దశాబ్దకాలంలో వ్యవసాయ రంగంలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి సాధించిందని పేర్కొన్నారు. వరి ఉత్పత్తిలో దేశంలో 16వ స్థానంలో ఉన్న రాష్ట్రం ఇప్పుడు అగ్రస్థానానికి చేరుకున్నట్టు తెలిపారు. ఉత్పాదకతలో రెండో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ఇది నిదర్శనమని కొనియాడారు. గత దశాబ్దకాలంలో దేశంలో ఎక్కడా లేనన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత ప్రయాణం, సిఎంఆర్ ఫండ్ అందించిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చైతన్య దీప్తి సావిత్రిబాయి పూలే





- మహిళల అభ్యున్నతికి దారిచూపిన మార్గదర్శి
- స్త్రీ విద్య అభివృద్ధికి కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు
- ఘనంగా అనంత వారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు
- సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న
- ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో చంద్రకళ

**చేవెళ్ల, జనవరి 03(నినాదం న్యూస్):** ఆధునిక భారతదేశంలో శ్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 195 జయంతిని పురస్కరించుకొని అనంత నారీ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో చంద్రకళ, స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకుంటూ ఉన్నత లక్ష్యంతో విద్యను అర్జించాలని సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా కష్టపడాలని పేర్కొన్నారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏమీ లేదని తల్లిదండ్రులు మెచ్చుకునేలా ప్రతి పిల్లవాడు బావి భారత పౌరులుగా ఎదగాలని సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా పిలుపునిచ్చాడు. ఉన్నత ఆదర్శాలను ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా కష్టపడుతూ ముందుకు సాగాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను ఆదర్శంగా తీసుకొని జీవించాలని బాల్యం నుండే ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సామాజిక సమరసతకై పాటుపడిన సంఘసంస్కర్త, విద్యావేత్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళా లోకానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శ్రీ ముహూర్నిస, సామాజిక కార్యకర్త వాణి సక్కుబాయి, మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బేగారి రాములు ముడుమాల పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి ఎమ్మార్వో కృష్ణయ్య ఎంఈఓలు పురాన్ దాస్, అక్బర్, పడాల ప్రభాకర్ అనంత నారి చేత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు విజయ, లక్ష్మి, భానుమతి, మేఘన, ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడికి రేషన్‌కార్డు

● మంత్రి ఉత్తమ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, జనవరి 03 (నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ పేదవాడికి రేషన్ కార్డు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మహేశ్వరం కాంగ్రెస్ ఇన్ చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. సచివాలయంలో మంత్రి ఉత్తమ్ ను ఆయన ఛాంబర్ లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎస్ఆర్ మాట్లాడుతూ... ఫోర్త్ సిటీతో మహా నగరంగా మారనున్న నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని గుర్తుచేశారు. లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి ఉచిత బియ్యం, నిత్యావసరాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కిచ్చెన్న కోరారు. మాజీఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన పలు సంక్షేమ పథకాల సూచనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ త్వరలోనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసి పేదలకు సన్నబియ్యం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేహ భాస్కర్ రెడ్డి, చిలుక ఉపేందర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మేడ్చల్ సిఎంఆర్ కళాశాలలో జరిగిన సంఘటనపై

# మానవ హక్కుల సభ్యులు ఆగ్రహం

**అల్వాల్, డిసెంబర్3 (నినాదం న్యూస్):** ఇటీవల జరిగిన సిఎంఆర్ కళాశాలలో జరిగిన సంఘటనపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మానవ హక్కుల, చీఫ్ డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ మాట్లాడుతు, విద్యార్థినులు వివిధ ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులను వదిలినాణ్యమైన విద్య కోసం వోచి హాస్టల్లో ఉంటున్నారు, అలాంటి విద్యార్థులకు భద్రత లేదు.హాస్టల్ బాత్రూమ్ లో మొబైల్ కెమెరాలు పెటి వీడియో తీయడం చాలా బాధా కారం, భయట వారు ఎవరు అయినా వొచ్చి ఇలాంటివి చేసే అవకాశం లేదు, అధి కచితంగా కాలేజీ మేనేజ్‌మెంట్ సహాయం తోనే చేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ల తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి ఆధారాలు మిస్ అవకుండా తగు విచారణ జరిపించాలి. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో ఇంకా ఎక్కడ ఎవరు చేయాలన్న భయపడేల నిందతలను శిక్షించాలి అని ప్రభుత్వాన్ని డాక్టర్ ప్రదీప్ కోరారు. ఇది పూర్తిగా మానవతా హక్కులకు విరుద్ధం, మహిళలా గౌరవం రక్షణ కోసం తమ వెంట ఉండి పోరాడుతము అని తెలిపారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ ప్యాట్రన్- నరహరి రావు, అడ్వైజర్- నర్సింగ్ రాజ్, లీగల్ అడ్వైజర్- కరుణాకర్, సెక్రటరీ- రితీష్ రాజ్, సంయుక్త కార్యదర్శి- రాజ్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ- రాహుల్, ప్రెస్ సెక్రటరీ- నరేందర్, ఆఫీస్ సెక్రటరీ- వి నిహారిక, రిపోర్టింగ్ ఆఫీసర్- అభిలాష్, పబ్లిసిటీ ఆఫీసర్- హరీషా శ్రీకృష్ణ, శరణ్ కుమార్ పాల్గొన్నారు.

## సావిత్రి జ్యోతిరావు పూలే జన్మదినం సందర్భంగా...

# మహిళా ఉపాధ్యాయులకు సత్కారం





**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్ )** సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు సందర్భంగా సూరారం కాలనీ జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న 22 మంది మహిళా ఉపాధ్యాయులను సామాజిక సేవా కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. వారిని పూలమాలతో సన్మానించి పలు రకాల పండ్లు అందజేశారు. అనంతరం కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సన్మార్గంలో నడిచే విధంగా జ్యోతిరావు పూలే రచించిన నవలలు అందించాలని, మంచి బోధన చేసి ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపక బృందం అందరూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాలతో కూడిన క్రమశిక్షణ కలిగిన పౌరులుగా తీర్చిదిద్ద వలసిన బాధ్యతను సమిష్టిగా తీసుకోవాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, సి జావిద్, మల్లికార్జున, శ్రీ కరుణ, నాగరాజు, సత్యనారాయణ, మహేష్, పుణ్యవతి, రమణి, రవి కుమార్, రక్షిత, లక్ష్మణ్, చంద్రశేఖర్, వెంకట్రావు, మాధవి, సంపూర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3

**మహేశ్వరం, జనవరి 3 (నినాదం న్యూస్ )** కడ్తాల్ మండల కేంద్రంలో ఎంతో అట్టహాసంగా జరుగుతున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3 రెండో రోజు పోటీలలో భాగంగా శుక్రవారం పలుజట్లకు చెందిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా పోటీలలో పాల్గొన్నారు.కడ్తాల్ గ్రామంలోని అన్ని జట్లు తమ టీం స్పాన్సర్లతో పాల్గొన్నారు.క్రీడలలో గెలుపోటలు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని టోర్నమెంట్ నిర్వాహకులు ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ ప్రీమియర్ లీగ్-3 ఆర్గనైజర్ కందికంటి అనిల్ గౌడ్(సన్నీ) నిర్వాహకులు వరికుప్పలరాజు,దేవేందర్ గౌడ్,సంతోష్ కుమార్,మూడ రవి,వరికుప్పల మల్లేష్,క్యామ రాజేష్,గండికోట శ్రీను,ఉపేందర్,కేశనిమహేష్,శివ గౌడ్,చేగురి మహేష్,భూపాల్,రాజు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## గిరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, జనవరి 3 (నినాదం న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలలో ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవులు పాల్గొని వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, రచ్చ చక్రధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రి బాయిపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

● డివి నరేష్ రాజ్ ప్రిన్సిపాల్



**కొడంగల్, జనవరి 3 (నినాదం న్యూస్):** సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ హైస్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ మాట్లాడుతూ, సావిత్రి బాయి ఎదుర్కొన్న ప్రముఖ ఘట్టాలు విద్యార్థులకు వివరించారు. మహిళలకు చదువు అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా ఆమెను కీర్తించారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి వెంకటయ్య , వైస్ ప్రిన్సిపాల్ సంతోష్. ఉపాధ్యాయుల బృందం శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, సన , అత్తిక్, సంతోష్ పాల్గొన్నారు.

## మహాజన రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కూర వెంకటయ్య



**కొడంగల్, జనవరి 3 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మహాజన రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కూరవెంకటయ్య ను నియమించినట్లు తాను ఒక్రపకటనలో తెలిపారు. ఈసందర్భంగా బిసిఎఫ్ నిర్వాహకుల చేతుల మీద నియామక పత్రం అందుకున్నారు.బిసిఎఫ్ నిబంధనల మేరకు తాను మూడేళ్ల పాటు రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగే అవకాశం కల్పించారని తెలిపారు.తాను మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతు సమస్యలపై పోరాడేందుకు, రైతులను చైతన్యం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.బిసిఎఫ్ సంస్థ నియమ నిబంధనలకు కట్టుబడి, క్రమశిక్షణ, ఓర్పు నేర్పుతో తనవంతు బాధ్యత నిర్వహిస్తానని అన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ అధ్యక్షతన జాతీయ సేవా పథకం, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కళాశాలలోని మహిళా అధ్యాపకురాలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రమేష్ నూట్లాడుతూ.. సావిత్రిభాయిపూలే మహిళా అభ్యున్నతికి చేసిన సేవలను సర్తుచేశారు. దేశంలోనే మొట్టమొదటి మహిళల చదువుకోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యాప్తి కి కృషి చేసిన మొదటి మహిళ ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదేలు కుమార్, డా. కె. రాజేంద్రం, డాక్టర్ కె. గణేష్, ఎన్ ఎన్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎంబాడీ రవి, ఎల్. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**- సావిత్రిబాయి పూలే పోరాటం త్యాగాలు మరువలేనివి**

**- టీపీటీఎల్ ఇన్‌చార్జ్ అధ్యక్షురాలు డీ.స్వర్ణలత**



**జమ్మికుంట, జనవరి 3 (నినాదం న్యూస్) :** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలు త్యాగాలు మరువలేనివని విద్యతోనే అభివృద్ధి సాధ్యమని టిపిటిఎల్ ఇన్చార్జి అధ్యక్షురాలు డి స్వర్ణలత అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి జ్యోతిబాయ్ పూలే పుట్టినరోజు సందర్భంగా టి పి టి ఎల్ ఎ ఆధ్వర్యంలో స్థానిక జమ్మికుంట గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో నిర్వహించినటువంటి మహిళా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఇన్చార్జి ప్రెసిడెంట్ దోమ కుంట్ల సన్నలత జనరల్ సెక్రెటరీ మారబోయిన అంజిబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్చార్జి ప్రెసిడెంట్ దోమ కుంట్ల స్వర్ణలత తో పాటుగా మహిళా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఒక అప్పటికి ఇప్పటికీ మహిళల్లో చైతన్యం వచ్చిందని అన్ని రంగాలలో అమ్మాయిలు తమ వంతు సామర్థ్యాలు నెరవేరుస్తున్నారని టి పి టి ఎల్ ఎ లో ఉన్నటువంటి టోటల్ మెంబర్షిప్ లో కూడా 80% మహిళా ఉపాధ్యాయురాలు అధ్యాపకులతో మాత్రమే ఉందని ఇలాంటి అవకాశాలను మునుముందు టీపీటీఎల్ ఆధ్వర్యంలో ఘనంగా మండల స్థాయిలో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తామని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రెసిడెంట్ దోమ కుంట్ల స్వర్ణలత, జనరల్ సెక్రెటరీ అంజిబాబు, సీనియర్ మహిళా అధ్యాపకురాలు సంగీత శైలజరాగ శ్రీ పద్మ తహేర పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** మానకొండూర్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు, చేసిన జన్మదిన వేడుకలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ జన్మదిన వేడుకలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండింటి శ్యామ్సన్, బోడ రాజశేఖర్, పిట్టల శ్రీనివాస్, అంతగిరి ప్రశాంత్, శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ స్కూల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** స్త్రీలు విద్యకు ఆరాధ్య దైవం మరియు ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన గొప్ప మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి వేడుకలలో పాల్గొని మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే భారతదేశంలో విశిష్ట గుర్తింపు పొందిన ఒక గొప్ప మహిళ నేతని మరియు నేడు ప్రపంచ స్థాయిలో మన భారతదేశ వనితలు రాణిస్తున్న దానికి ప్రధాన కారణం సావిత్రిబాయి పూలే అని సావిత్రబయ పూలే కేవలం విద్యా రంగంలోనే కాకుండా తనదైన శైలిలో వివిధ రచనల ద్వారా, కవితల ద్వారా ప్రపంచం దృష్టి మల్లింప చేసి స్త్రీ జాతిని జాగృతం చేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి.పూలే భారత దేశంలో మహిళా ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవను అందించి చరగని ముద్ర వేసుకున్నటువంటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వారి అభ్యున్నతికై స్త్రీ జాతిని మేలుకొలపడానికై తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా గొప్ప సేవలను అందించినటువంటి మహిళ సావిత్రిబాయి పూలే వారు తన జీవిత సహచారి ఆయన జ్యోతిరావు పూలేతో కలిసి వివిధ గ్రామాలలో పర్యటించి మహిళలను జాగృతం చేయడమే కాకుండా స్త్రీ విద్య కోరకు కృషిచేసి పలు పాఠశాలలను స్థాపించి ప్రత్యేకత చాటుకున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కాలేజీలను రద్దు చేయాలి

**- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, జనవరి 3(నినాదం న్యూస్) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్,ఆర్డీవో,ఎమ్మార్వో ఆఫీస్ ల ముట్టడికి పిలుపునిచ్చారు.. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట వందల మంది విద్యార్థులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ,, రాష్ట్రవ్యాప్తంగా 5000 కోట్లకు పైగా,జిల్లా వ్యాప్తంగా బీసీ విద్యార్థులకి 131.35 కోట్లు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల జిల్లా మొత్తం 171 కోట్లు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలలో ఫీజు రీయింబర్స్మెంట్ కోసం జిల్లాలో 1.30 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 16,లక్షల 70 వేల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బిసిల అభివృద్ధి కొరకు ప్రతి యేట బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి 9200 కోట్లు మాత్రమే బీసీ సంక్షేమానికి కేటాయించడం అత్యంత బాధాకరం. రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలే 5000 కోట్లకు పైగా పెరుకు పోయి ఉన్నాయి. మరి 9200 కోట్లు బీసీ సంక్షేమానికి ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో మందుబాబుల కోసం లిక్కర్ శాఖ మంత్రి ఉన్నాడు. కానీ,విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం విచారకరమన్నారు.ఒకవైపు ప్రైవేట్ యాజమాన్యాలు కాలేజీలో చదివే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఏదైనా సర్టిఫికెట్ కావాలన్నా లేదా పై స్థాయి ఉన్నత చదువు చదవాలన్న కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు ఇవ్వడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం,మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూపశ్యామ్, బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, బిసి యువజన సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమ మహేశ్వర్,బీసీ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, మహిళ ఉపాధ్యక్షురాలు గంగాభవాని, బీసీ యువజన సంఘం నగర ఉపాధ్యక్షులు రావుల రాజు బీసీ సంఘం నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 3 (నినాదం న్యూస్) :** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్.. జమ్మికుంట పట్టణం కేంద్రంలో సావిత్రిబాయి పూలే గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుని అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అనుగారిన జాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచినటువంటి ఆ మహనీయురాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోదురాలనీ అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహనీరాలి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకరమైనటువంటి విషయమని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ విద్యార్థులు మౌనిక శిరీష స్వప్న శ్వేత అనిత శృతి అనూష తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్





**చేవెళ్ల జనవరి3 (నినాదం న్యూస్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వ వీప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు,చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి గార్లకు శుక్రవారం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భారత్ కలిశారు. అనంత॰రం వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి గౌరీ సతీష్,చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుక్కన్నగారి శ్రీకాంత్ రెడ్డి,యూవజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్,యూవజన కాంగ్రెస్ నాయకులు సుశాంత్,చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

- ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల జనవరి3 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కంద వాడ గ్రామంలో అయ్యప్ప స్వామి సన్నిధానం ప్రాంగణంలో శుక్రవారం మాజీ ఎంపిటిసి కావలి లక్ష్మి రవీందర్ యాదవ్, కురువ మల్లేష్, ఆధ్వర్యంలో గురు స్వాములు ఉమా శంకర్ రెడ్డి, కే.పాండు యాదవ్ సమక్షంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పట్లల సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అయ్యప్ప స్వాములు మండలం రోజులు దీక్షలో నియమనిష్ఠలతో ఉండి అయ్యప్ప స్వామిని పూజిస్తారు. అలాగే చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె కోరారు. వందలాది మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.18 పడి మెట్లకు పూజలు చేశారు. అనంతరం, స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి,శ్రీనివాస్ యాదవ్ కె.మైపాల్ యాదవ్,శబరీష భజన మండలి సురేష్ గౌడ్, విశ్వనాథ్, కుమార్,అయ్యప్ప స్వాములు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి

- మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి..
- సాధువుల తల్లి సావిత్రిబాయి పూలే..
- మహిళా విద్యకు తొలి వెలుతురు..
- హర్ లైఫ్.. హర్ రిలేషన్‌షిప్స్.. రాసిన రామస్వామి గుప్తా..
- పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోండి : సీఎం రేవంత్ రెడ్డి పిలుపు..



**చేవెళ్ల జనవరి 03( నినాదం న్యూస్):** భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి రోజైన జనవరి 3వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ జీవో నంబర్ 9ను విడుదల చేయడాన్ని పూర్తిగా స్వాగతిస్తూ శుక్రవారం నాడు చేవెళ్ల మండలం కంద్రం లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలు చూసినటువంటి త్యాగాలను వాళ్ళు నెంబర్ వేసుకొని ఇక్కడున్న విద్యార్థులకు ఇలా తెలిపారు. ఈ సందర్భంగా పంబలీ ప్రభాస్ మాట్లాడుతూ.. 'సావిత్రిబాయి పూలే ప్రతిరోజూ సంచిలో అదనంగా చీర పెట్టుకుని స్కూల్‌కు వెళ్లేవారు. దారిలో ఎవరో ఒకరు ఆమె మీద పేడ విసిరితే కడుక్కుని కట్టుకోవడానికి' అని రాస్తుంది రీతా రామస్వామి గుప్తా. నిమ్న వర్గాల ఆడపిల్లల విద్యకు జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలేమీద ఎన్నో పుస్తకాలు వచ్చాయి. కాని రచయిత్రి రీతా రామస్వామి మరిన్ని జీవిత చిత్రాలను సేకరించి తెచ్చిన పుస్తకం 'సావిత్రిబాయి పూలే' తాజాగా విడుదలైంది. రీతా రామస్వామి గురించి, పుస్తకంలో ఉన్న విశేషాల గురించి...

'ఇవాళ బాలికల విద్య అనగానే ప్రపంచానికి మలాలా పేరు గుర్తుకొస్తుంది. కాని బాలికల విద్య కోసం జీవితాన్ని అర్పించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే. మన దేశంలో ఆమె తొలి మహిళా ఉపాధ్యాయిని. ఆడపిల్లల చదువును ప్రచారం చేయడానికి ఆమె ఎదుర్కొన్న వ్యతిరేకత అంతా ఇంతా కాదు' అంటుంది రీతా రామస్వామి గుప్తా. బిఆర్ఎస్ యువ నాయకులు పృధ్వీరాజ్.. గతంలో నటుడు సంజీవ్ కుమార్‌పై రాసిన బయోగ్రఫీతో పాఠకులకు తెలిసిన రీతా రామస్వామి ఆ తర్వాత 'రంగ్ దే బసంతి' దర్శకుడు ఓం ప్రకాష్ మెహ్రాతో కలిసి అతని జీవిత సంగ్రహం రాసింది. 'ఇలా ఇంకొన్ని పుస్తకాలు రాయాలనుకుంటుండగా నా 18 ఏళ్ల కుమార్తె అమ్మా... ఎందుకు నువ్వు ఎప్పుడూ మగవాళ్ల గురించే రాస్తావు.
పిడిఎస్యు చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు కొజ్జాకి జైపాల్ నువ్వు రాయదగ్గ స్త్రీలు లేరా? అని ప్రశ్నించింది. ఆ ప్రశ్న నన్ను ఆలోచింపచేసింది. దానికి జవాబే నా కొత్త పుస్తకంసావిత్రిబాయి పూలే.. హర్ లైఫ్.. హర్ రిలేషన్‌షిప్స్.. హర్ లెగసీ' అంది రీతా రామస్వామి. హార్పర్ కాలిన్స్ ఇండియా ప్రచురణ సంస్థ నుంచి ఈ పుస్తకం తాజాగా విడుదలైంది.

**బలహీనులకు అందని విద్య**

'బ్రిటిష్ వారు 1813లో క్రైస్తవ మిషనరీల ద్వారా మన దేశంలో పాశ్చాత్య విద్యకు అంకురార్పణ చేశారు. అయితే వారి ఉద్దేశాలు వేరే. తమ వ్యవహారాల కోసం ఇంగ్లిష్ తెలిసిన కొంతమంది ఉద్యోగులు అవసరం కనుక పై వర్గాల వారికి చదువు నేర్పిస్తే వారి నుంచి కింది వర్గాల వారికి చదువు అందుతుంది అని భావించారు. కాని పై వర్గాలకు మొదలైన చదువు కింది వర్గాల వరకూ చేరలేదు. కింది వర్గాల వారికి పాఠశాలల్లో అనుమతి లేని పరిస్థితి.

**బిఆర్ఎస్ యువ నాయకులు మహమ్మద్ ఆసిఫ్**

అంటరానితనం విస్తృతంగా ఉండేది. ఇక చదువుకు ఆడపిల్లలు నిషిద్ధం చేయబడ్డారు. ప్రభుత్వ టీచర్లకు ఇంగ్లిష్ వచ్చి ఉండాలన్న నియమం కూడా బ్రిటిష్ ప్రభుత్వం పెట్టింది. వీటన్నింటినీ దాటి సావిత్రిబాయి పూలే టీచర్ అయ్యింది. జ్యోతిబా పూలేతో కలిసి 1848లో బ్రిటిష్‌వారితో సంబంధం లేని, మిషనరీలతో సంబంధం లేని బాలికల తొలి పాఠశాలను మొదలెట్టింది. దిగువ వర్గాల బాలికల విద్య కోసం పోరాడింది' అంటుంది రీతా రామస్వామి.

**ఫాతిమా షేక్ నీ ఆదర్శంగా తీసుకోవాలి**

'సావిత్రిబాయి పూలే హర్ లైఫ్, హర్ రిలేషన్‌షిప్స్, హర్ లెగసీ'... పుస్తకంలో రీతా రామస్వామి కేవలం సావిత్రిబాయి పూలే గురించే రాయలేదు. ఆమెను ఆదర్శంగా తీసుకుని బాలికల విద్య కోసం తోడైన తొలి ముస్లిం ఉపాధ్యాయిని ఫాతిమా షేక్ గురించీ... సావిత్రి, ఫాతిమా కలిసి మహారాష్ట్రలో బాలికల విద్య కోసం స్కూళ్లు స్థాపించి నిర్వహించడానికి పడిన ఆరాటం గురించి కూడా రాసింది. 'ఫాతిమ షేక్ తొలి క్వాలిఫైడ్ ముస్లిం ఉమెన్ టీచర్ మన దేశంలో. ఆమె సావిత్రిబాయి పూలేకి బాసటగా నిలిచింది. ఒక దశలో సావిత్రిబాయి సుదీర్ఘకాలం జబ్బు పడితే స్కూళ్ల నిర్వహణభారం మోసింది. ఆ వివరాలన్నీ నా పుస్తకంలో ఉన్నాయి' అని తెలిపింది రీతా రామస్వామి.

**మహమ్మద్ సమీర్**

ఎన్నెన్నో అవమానాలు

'దిగువ వర్గాల వారిలో ఆడపిల్లలకు చదువెందుకు అనే భావన విపరీతంగా ఉండేది. వాళ్లకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేసేవారు. కాని వారి ఇళ్లకు వెళ్లి బడికి పంపమని కోరేది సావిత్రి. వారు శాపనార్థాలు పెట్టేవారు. దారిన పోతూ ఉంటే రాళ్లు విసిరేవారు. దానికి తోడు పేద వర్గాల వారిని చదివిస్తున్నందుకు అగ్రవర్ణాలు కక్ష కట్టి సావిత్రిబాయి మీద పేడనీళ్లు చల్లేవారు.
అందుకని ఆమె స్కూలుకు వెళుతున్నప్పుడు తన సంచిలో చీర అదనంగా పెట్టుకునేది. ఎవరైనా పేడ నీళ్లు చల్లినా వెరవకుండా స్కూలుకు వెళ్లి చీర మార్చుకుని పాఠాలు చెప్పేది. ఆమె స్ఫూర్తి నేటికీ కొనసాగడం వల్ల మన దేశంలో బాలికల విద్య గణనీయంగా పెరిగింది. చదువులో ఉద్యోగాల్లో అమ్మాయిలు గొప్పగా రాణిస్తున్నారు. వారంతా తప్పక తెలుసుకోవాల్సిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే'. ఆదర్శంగా తీసుకోవాలని వాళ్ళు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంబలి ప్రభాస్, కొజ్జంకి జైపాల్ ,పుల్లపల్లి పృథ్వి రాజ్, మొహమ్మద్ ఆసిఫ్, మొహమ్మద్ సమీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాటరాయుళ్లు అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్, ఆర్బన్ పోలీసులు

: ఇన్స్‌పెక్టర్ భాను ప్రకాష్




**ఖమ్మం, జనవరి03( నినాదం న్యూస్):** కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్, ఖానాపురం హవేలీ పోలీసులు కలసి నగరంలోని కైకొండయిగూడెం గ్రామంలో తనిఖీలు నిర్వహించి పేకాట ఆడుతున్న ముగ్గురుని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పారిపోయారని ఖానాపురం హవేలీ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టౌన్ ఏసీపీ రమణమూర్తి, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ ,ఖానాపురం హవేలీ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఏడుగురు లో ముగ్గురు ని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.1950- నగదు, 2 బైకులు , 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందుతులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే ఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## అణగారిన వర్గాల విద్యా ప్రధాత చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సమతా సైనికదళ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**చేవెళ్ల, జనవరి 03(నినాదం న్యూస్):** భారతదేశ మొట్టమొదటి మహిళల చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో గల సావిత్రిబాయి పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రా%శీ% చందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, చేవెళ్ల దిశా రిపోర్టర్ ఏర్పుల ఆనంద్, చేవెళ్ల ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్, ఖానాపురం భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన రాళ్లవాగు బ్రిడ్జి

- నిలిచిన భారీ వాహనాల రాకపోకలు
- రాళ్లవాగు వంతెనను పరిశీలించిన ఆర్అండ్ ఎస్ఈ వెంకటేశ్వరరావు



**వెంకటాపురం(నూగూరు ), జనవరి 03, నినాదం న్యూస్ :** మండల పరిధిలోని యాకన్నగూడెం గ్రామ సమీపంలో గురువారం రాత్రి కుంగిపోయిన రాళ్లవాగు వంతెనను శుక్రవారం ఆర్ అండ్ బి ఎస్ఈ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన వంతెన క్రిందకు దిగి వంతెన ఎంత మేరకు కుంగిపోయింది అనే విషయాలను పరిశీలించారు. బ్రిడ్జి ఎంతమేర దెబ్బతిన్నది అనే విషయాలను కోలతలు వేసి నివేధికను తయారు చేశారు. ఈ వంతెనపై నుండి భారీ వాహనాలు వెల్లకుండా చర్యలు చేపట్టారు. ఈ రహాదారిపై ద్విచక్రవాహనాలు, కార్లను ప్రస్తుతానికి వెళ్ళే విధంగా చర్యలను ఆర్ అండ్ బి అధికారులు చేపట్టారు. వంతెన సమీపంలో ఆర్ అండ్ సిబ్బందికి డ్యూటీలను వేసి బారీ వాహనాలు వెల్లకుండా కట్టుదిట్టం చేశారు. బ్రిడ్జి సగభాగం మేరకు డ్యామెజ్ అయ్యిందని తెలిపారు. డ్యామేజ్ అయిన వరకు బ్రిడ్జిని తొలగించి మరమ్మత్తులను రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామని అన్నారు. ప్రస్తుతానికి బారీ వాహానాలు వెల్లెందుకు, రాకపోకలు జరిగేందుకు బ్రిడ్జి పక్కన రోడ్ డైవర్సన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. బ్రిడ్జి మరమ్మతుకోసం నివేధిక తయారు చేసి ప్రతిపాధనలు పంపిస్తామని అన్నారు.

## పెంచిన సివిల్ సప్లై హమాలి రేట్ల పెంపుదల చేయాలి




**వెంకటాపురం(నూగూరు), జనవరి 03,నినాదం న్యూస్ :** సివిల్ సప్లై హమాలి కార్మికుల కు ప్రభుత్వ అధికార యంత్రాంగం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ , సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పౌర సరఫరాల సంస్థ లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలి కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసిందని,నూతన రేట్లకు పెంపు పై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు 2024 అక్టోబర్ మూడో తేదీ నన చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లను ప్రస్తుతం ఉన్న రూ.26 నుండి 29 కి అనగా 3 రూపాయలు పెంచారని అన్నారు ఈ పెరిగిన రేట్ల ను 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియర్స్ తో సహా చెల్లిస్తామని, మహిళా స్విపర్ లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా 1000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు హామీలు ఇచ్చి 3 నెలలు పూర్తి కావోస్తున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం సివిల్ సప్లై హమాలి కార్మికులకు కనీసం జీవో కూడా జారీ చేయలేదని విమర్శించారు,ప్రస్తుత పోరాటం నూతన రేట్ల గురించి కాదని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయమని తాము అడుగుతున్నామని అన్నారు ప్రభుత్వం కాలయాపన చేయకుండా,తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీలు పోడెం రమేష్, రాంబాబు, పోలం రవి ,పడాల రామకృష్ణ, పసుపులేటి గిరిబాబు, కృష్ణ, వెంకటేశ్వర్లు, గోపాల్, సాంబరావు, నరేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా

- ఆశీర్వదించండి... పనిచేసి చూపిస్తా
- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి




**మంథని జనవరి 3 ( నినాదం న్యూస్):** నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తనని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆశీర్వదించాలని, పనిచేసి చూపిస్తానని పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం ముందుగా నరేందర్ రెడ్డి సరస్వతీ దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు గర్వపడుతున్నానని, పట్టభద్రులకు సేవ చేసుకునేందుకు అవకాశం వచ్చిందని, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పట్టభద్రులు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు నెలకొల్పి 35 సంవత్సరాలు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేస్తూ, వారి ఉన్నత జీవితానికి కృషి చేస్తున్నానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగుల తరపున గొంతుకనై పని చేస్తానని అయిన పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేలా ప్రయత్నం చేస్తానని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులు అధైర్య పడవద్దు అని, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థితికి రావాలని ఆయన సూచించారు. పట్టభద్రుల కోసం, నిరుద్యోగుల సంక్షేమ కోసం ఎల్లప్పుడు ముందుం టానని ఆయన తెలిపారు. జిల్లా టిడిపి నాయకులు అక్కపాక తిరుపతి, బాపు గౌడ్, దహగం శ్రీనివాస్, న్యాయవాదులు సతీష్, అంజన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, పాత్రికేయులు గడిపెల్లి అజయ్, మాజీ సర్పంచ్ నారాయణ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిబంగర్, అర్ల సందీప్, చిల్లప్ప గారి సునీల్, ఉపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సీనియర్ అధ్యాపకులు లక్ష్మిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు.

# గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే



**కోదాడ/మునగాల,జనవరి 3 (నినాదం న్యూస్):** మహిళలలో చైతన్యం తెచ్చి వారికి విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు శుక్రవారం మునగాల మండలం ఆకుపాములలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతదేశానికి స్వతంత్రం రాకముందు మహిళల పరిస్థితి దారుణంగా ఉండేదని కనీసం వారు చదువుకోడానికి కూడా అవకాశం లేదని అలాంటి రోజుల్లోనే తన భర్త జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకుని ఆయన నుంచి విద్య నేర్చుకొని మొట్టమొదటి మహిళ పాఠశాలను స్థాపించి టీచర్ గా పనిచేసి అనేకమందిని చైతన్యపరచారని గుర్తు చేశారు. ఆ సందర్భంలో కూడా ఎంతోమంది దాడులు చేసిన భయపడకుండా మహిళ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిందని కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి అందరు కృషి చేయాలని అలాగే ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన ప్రభుత్వం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంత గాని నాగేశ్వరరావు, సతీష్, నవీన్, రాంబాబు, నాగరాజు ,ఎల్లయ్య, ప్రవీణ్ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు

### రైతు భరోసా

## నిధులు విడుదల చేయాలి

**బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**



**కోదాడ, జనవరి 3(నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకం కింద ఎకరానికి పదిహేను వేల రూపాయలను అందజేయాలని, ఆ నిధులను తక్షణమే విడుదల చేయాలన్నారు. రైతు భరోసా పథకంపై ప్రభుత్వం రోజుకో ప్రకటనతో రైతులను అయోమయా నికి గురి చేస్తుందన్నారు. వానకాలం సాగుకు తెచ్చిన అప్పులు తీరకపోగా, యాసంగి సాగు కోసం రైతులు మరోసారి అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమిటీలు, భేటీల పేరుతో కాలయాపన చేయొద్దని అన్నారు.

## ఆర్ఎస్వి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**చింతపల్లి, జనవరి 3 (నినాదం న్యూస్) :** మండలంలోని వింజ మూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు ఆరకంటి మురళి మాట్లాడుతూ బ్రహ్మణీయ భావజాలాన్ని ధిక్కరించిన క్రాంతికారి సావిత్రిభాయి పూలే అని, మహిళల చదువు,అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిభాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మహిళా ఉపాధ్యాయులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రజానాట్యమండలి కళాకారుడు ఆరెకంటి జగన్ ,కొప్పుల దయానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం మహిళా ఉపాధ్యాయురాలు రెహనా బేగం ,లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**ధర్మారం జనవరి 3 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవిద్యార్థుల్లో ఉన్న ఆంగ్ల భాష నైపుణ్యాలను వెలికి తీసేందుకై (ఎల్టా) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ధర్మారం శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, మరియు ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు కే.శ్రీధర్ రెడ్డి,మాలతి లత తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జనవరి 18న జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు పాల్గొననున్నారు. ఒలంపియాడ్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ నంది మేడారం పాఠశాలకు చెందిన ఈ. జోషిత ప్రథమ స్థానంలో నిలువగా జడ్.పి.హెచ్.ఎస్ కొత్తూరు పాఠశాలలో చదువుతున్న ఏ. అలేఖ్య ద్వితీయ స్థానంలో నిలిచింది నంది మేడారం జడ్.పి.హెచ్ ఎస్ కు చెందిన పి. జశ్విత తృతీయ స్థానంలో నడిచింది.ఉపన్యాస పోటీలలో ధర్మారం పాఠశాలకు చెందిన ఆర్. సన ప్రథమ స్థానంలో నిలువగా నంది మేడారం పాఠశాలకు చెందిన ఈ. జోషిత ద్వితీయ స్థానంలో నిడిచింది ఎల్. అంజలి తృతీయ స్థానం సాధించింది. నంది మేడారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ప్రథమ స్థానం మరియు ఉపన్యాస పోటీలలో ద్వితీయ స్థానం సాధించి రెండు విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు. విజేతలను ఎల్టా మండల కన్వీనర్లు కే. శ్రీధర్ రెడ్డి, మాలతిలత ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు బి. రాజకుమార్, అరుణ, శ్రీనివాస్ చారి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెలుగులు అందించిన మహనీయురాలు

- **గురుకుల ఇంచార్జ్ ప్రిన్సిపల్ తోడుగా శ్రీలత**




**మంథని జనవరి 3( నినాదం న్యూస్):** దేశానికి వెలుగులు అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ తోడేంగ శ్రీలత అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణంలోని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఆమె పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి అనే గొప్ప అవకాశాన్ని ఏ ఆడబిడ్డ వదులుకోదని, అలాంటి మాతృత్వాన్ని సైతం లెక్క చేయకుండా దేశంలోని పేద పిల్లలంతా తన పిల్లలుగా బావించి చదువులు నేర్పించిన గొప్ప మహిళ అని ఆమె కొనియాడారు. పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ద్వారా అక్షరజ్ఞానం పొందిన సావిత్రీబాయి పూలే దేశానికే వెలుగులు అందించారని ఆమె గుర్తు చేశారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని అని అన్నారు. రిజర్వేషన్లు అవసరమున్నా కులం మాత్రమే ప్రబావితం చేస్తుందని, సావిత్రీబాయి పూలే ఒక అగ్రకులానికి చెంది ఉంటే సరస్వతీ మాత వచ్చేది కాదని, సరస్వతీ మాత సృష్టించబడిందన్నారు. సావిత్రీబాయి పూలే నిజంగానే చదువులు చెప్పి చదువుల తల్లిగా పేరుపొందిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఆనాడు అగ్రవర్ణాల్లోని మహిళలకు అక్షరాలు నేర్పించిన ఘనత సావిత్రీబాయి పూలే అని చెప్పారు. తాను చదువుకున్న జ్ఞానాన్ని తనతో ఆగిపోకుండా తన చుట్టూ ఉన్న వారందరినీ చైతన్యవంతం చేయడానికి కులమత లింగ బేధం లేకుండా విద్యను అందించిందన్నారు. ఒక సందర్భంలో అనేక విమర్శలు వచ్చిన వెను తిరగకుండా తన కృషిని కొనసాగించిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

- **ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి**
- **హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**



**కోదాడ/నడిగూడెం, జనవరి 3 (నినాదం న్యూస్):** పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ , బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ అన్నారు.శు క్రవారం విద్యార్థులతో కలిసి నడిగూడెం ఎమ్మార్వో కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 4,500 కోట్ల ఫీజుబకాయలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్కాలర్షిప్లు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, పై చదువుల కొరకు కాలేజీ యాజమాన్యాల దగ్గరికి సర్టిఫికెట్ కోసం వెళ్తే, ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు డబ్బులు చెల్లించి తీసుకోవాలని అంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గుర్తించి, నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్కు పక్క భవనాలు కట్టించాలని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్లీజ్ రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టినందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల కష్టాలు తెలుసుకొని విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నాగేశ్వరరావు, రాజుల మనితేజ ,నరేష్ ,సురేష్ ,సతీష్, నవీన్ నాయుడు, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు

- **స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని వినతి**



**సుల్తానాబాద్, జనవరి 03 (నినాదం న్యూస్):** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు కు నూతన సంవ త్స ర శుభాకాంక్షలు తెలిపి ఘనంగాసన్మానించారు. శు క్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రా జమల్లు తో కలిసి సన్మానించిన అనంతరం పూసా ల స్మశాన వాటిక పై వివరించారు.స్మశాన వాటిక లో తీవ్ర ఇబ్బందికరంగా ఉందని స్నానాల ఘట్టా లు లేవని నీటి సౌకర్యం లేదని విద్యుత్ సౌకర్యం సరిగా లేదని విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే విజయ రమణారా వు తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు ఏ డి, ఏ ఈ లతో మాట్లాడి స్మశాన వాటికకు కావలసిన లై న్ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి విద్యుత్ ఏర్పా టు చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ అధికారులు స్మశాన వాటికను సందర్శించి తక్షణ మే స్మశాన వాటికకు కావలసిన విద్యుత్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ చీఫ్ కోఆర్డినేటర్, వలస నీలయ్య, మాటేటి సంజీవ్, ప్రెసిడెంట్, ఎర్రబెల్లి సుధీర్ రావు, జూపల్లి తిరుమలరావు,గాదాసు రవిలతోపాటు పలువు రు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయాలి

- **మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని జనవరి 3( నినాదం న్యూస్):** మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా పరిధిలో నూతన వ్యవసాయ కోపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేయాలని శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వినతిపత్రం అందజేశారు. బేగంపేట, ఖమ్మం పల్లి, గుంజపడుగు, వెంకటపూర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు.

## రైలు క్రింద పడి ఆత్మహత్య

**పెద్దపల్లి,జనవరి 03(నినాదం న్యూస్):** పెద్దపల్లి మంథని ఫ్లైఓవర్ బ్రిడ్జికి సమీపములో రైలు పట్టాలపై కరీంనగర్ కిసాన్ నగర్ కి చెందిన రావుల చారీ (55) శుక్రవారం రైలు క్రింద పడి ఆత్మ హత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రావుల చారీ కూలి పని చేసేవాడు, ఎదో కారణం వలన నాగపూర్ నుండి సికింద్రాబాద్ కి వెళ్ళు వందేభారత్ రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకొని చనిపోయినాడనీ తెలిపారు.చాలా సంవత్సరాలనుండి భార్య పిల్లలతో వేరుగా ఉంటున్నాడని,మృతునికి భార్య ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుని వద్ద ఉన్న ఫోన్ నంబర్స్ ఆధారంగా అతని కొడుకు సందీప్ కి ఫోన్ చేసి తెలిపారు.శవాన్ని ప్రభుత్వ హాస్పిటల్ పెద్దపల్లి లో భద్రపర్చినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## జర్నలిస్ట్ కుమారుడికి మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**ధర్మారం జనవరి 3 (నినాదం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దేవి రాజమల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్ధార్థ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన వెంట ధర్మారం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పుష్కారి జితేందర్ రావు ఆవుల శ్రీని వాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్న చంద్రకళ....



**మహాముత్తారం, జనవరి 3(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ టీచర్ గా పనిచేస్తున్న చంద్రకళ జిల్లా స్థాయి ఉత్తమ టీచర్ అవార్డును అందుకున్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భూపాల్‌పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యాధికారి రాజేందర్, సెక్టరియల్ అధికారుల చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అందుకున్నారు. సుమారు 26 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా ఎదగడానికి కృషి చేసారని అన్నారు. ములుగుపల్లి పాఠశాలలో ఆమె సేవలు ఎనలేనివన్నారు. ములుగుపల్లి పాఠశాల సోషల్ టీచర్ చంద్రకళకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, అనిల్ నాయక్, సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, పెనుకుల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి, వెంకటేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోధ్యాయురాలు కొంకలా గీత రెడ్డి, సంపంగి సదయ్య నాగరాజు, రాజులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన...



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి పీఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7 నిర్వహించే మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను జిల్లా అధికారులు పరిశీలించారు. శుక్రవారం అదనపు అదనపు కలెక్టర్ ఎం. సంపత్ రావు, హైదరాబాద్ నుండి వచ్చిన ఈజీ ఎంఎం అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7న నిర్వహించే మెగా జాబ్ మేళాకు జిల్లా కలెక్టర్ చొరవతో పేరుగాంచిన 50 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సతీష్, ఎంపీఓ శరత్ కుమార్, పంచాయతీ సెక్రటరి సిహెచ్ భారతి, ఏటీఎం నాగేశ్వరరావు, సీసీలు రజియా, సుభాషిని, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు మృత్యువాత

### యూరియాతో కలిసి ఉన్న రేషన్ బియ్యాన్ని తిని..

### - ఆర్థికంగా నష్టపోయిన గొర్ల కాపర్లు.. ప్రభుత్వం ఆదుకోవాలి



**డోర్నకల్ /మరిపెడ జనవరి 03(నినాదం న్యూస్ )** మరిపెడ మున్సిపాలిటీకి చెందిన గొర్ల కాపరులు వీరన్న,లింగయ్య రోజు మాదిరిగానే గోర్లు మేతకు తీసుకురాగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం సమీపంలో యూరియాతో కలిసి ఉన్న బియ్యాన్ని తినగా ఆరు గొర్రెలు మృత్యువాత పడ్డాయి.వాటి ఖరీదు సుమారు 1,50,000 వేల రూపాయలు ఉంటుందని, సంవత్సరకాలం కష్టించి ఎండకు వానకు కాపాడుకొని ఉండగా మృత్యువాత పడి నష్టపోయామని బోరున విలిపించారు.ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.. మరికొన్ని గొర్రెలు అస్తత్వకు గురి అయ్యాయని తెలిపారు.

# సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

### జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం.. కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ ప్రతినిధి, జనవరి 3 ( నినాదం న్యూస్)** శుక్రవారం నాడు, సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్ర మంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంనిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ ఆవిష్కరణ





**ఆళ్లపల్లి జనవరి 3 (నినాదం న్యూస్)** అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకెఎస్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలో జనవరి 9వ తేదీన ఆల్ ఇండియా డిమాండ్ డే పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమను ఉద్దేశించి అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు గొగ్గేల వెంకటేశ్వర్లు, మాచర్ల సత్యం మాట్లాడుతూ... ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగుభూములకు రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని, రైతు రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలని, ఎంఎస్ పి చట్టబద్ధం చేయాలని, అటవీ హక్కుల చట్టం 2006ను సమగ్రంగా అమలు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి ఆర్ఐ కి వినతి పత్రం అందజేశారు. మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వచ్చిన నాటి నుండి కార్పోరేట్ అనుకుల, ధనిక అనుకూల నిర్ణయాలు తీసుకుంటుందని వీటిని తిప్పికొట్టుటకు ప్రజలు దేశవ్యాప్తంగా ఐక్య మిలిటెంట్ పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, డివిజన్ నాయకులు బుర్ర వెంకన్న, అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఏడుల్ల రామనాథం, ఈసం సమ్మయ్య, పూసం రాంబాబు, ఎట్టి రాంబాబు, జోగ సారన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షలతో ప్రగతికి మెరుగు

### ఎమ్ ఈ ఓ పురన్ దాస్

**చేవెళ్ల జనవరి 03( నినాదం న్యూస్):-** జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలంటే ఆంగ్లం నైపున్యాలు ఎంతో అవసరమని చేవెళ్ల ఎమ్ ఈ ఓ పురందాస్ పేర్కొన్నారు. శు క్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ని స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎస్ ఇ ఆర్ టి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఈ ఎల్‌టిఏ ఆధ్వర్యంలో లితెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టిఇఓ లిఉపన్యాసలి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులు బి శృతి, వైష్ణవి, సీమ, స్ఫూర్తి ప్రథమ మెహర్ ఉన్నిసా, బి హర్షిత, ఎస్ కే జావేద్, అక్షిత ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఈ ఎల్ టి ఏ కోశాధికారి జి. వీరప్ప మాట్లాడుతూ ప్రతిభ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో దాగి



ఉన్న భాష నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు మెరుగుపడి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. మండల కోఆర్డినేటర్ శంకర్ గెల్పొందిన విద్యార్థులను అభినందిస్తూ వారికి జిల్లా స్థాయిలో ఈ నెల 18వ తేదీన ప్రతిభా పరీక్ష ఉంటుందని, దానికి ఇష్టంతో సంసిద్ధం కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బి. శివకుమార్, జి. లత, రేవతి, చాముండేశ్వరి, లక్ష్మీ, నరసింహ, హుర్జహాన్ బేగం పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు.

# రైతులు భూ నిర్వాసితులు భూ సర్వేకు సహకరించాలి






**రామాయంపేట బైపాస్ రోడ్డు విషయంలో రైతుల అనుమానాన్ని నివృత్తి చేయాలి,**

**రైతులకు వాస్తవాలు వివరించాలి**

**క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం**

**మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**


**మెదక్ ప్రతినిధి జనవరి 3 ( నినాదం న్యూస్)** భూ నిర్వాసితుల సమస్యలపై మీకున్న కష్టాలను తీర్చే విధంగా నియోజకవర్గ అభివృద్ధిలో మీ వెంటే ఉంటా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.రామాయణపేట బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూ నిర్వాసితుల వాస్తవాలను వివరించాలని, క్షేత్రస్థాయి సర్వే ద్వారా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో NH-76DG మెదక్ To సిద్దిపేట్ 69 కిలోమీటర్లు బైపాస్ రోడ్డు రామాయంపేట బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితుల తో మెదక్ ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు, నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, నేషనల్ హైవే ఈ ఈ బలరామకృష్ణ రామాయంపేట భూ నిర్వాసితులతో ఎంపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల మనోభావాలను విడతల వారీగా స్వయంగా వారి మాటల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ NH-76DG మెదక్ To సిద్దిపేట్ 69 కిలోమీటర్లు బైపాస్ నిర్మాణంలో ఉండగా భూ సర్వే కి సంబంధించి రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 2.65 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు నిర్మాణంలో నిర్వాసితులు రోడ్డు విస్తరణలో భూ సర్వే కు సహకరించాలన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూ నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు ఆర్డీవో- తాసిల్దార్ స్థాయిలో క్షేత్రస్థాయి సర్వే ద్వారా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. బైపాస్ రోడ్డు విషయంలో నిర్వాసితుల సమస్యలను కేంద్ర ప్రభుత్వ నితిన్ గడ్కారీ మంత్రివర్యులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాసితులకు పరిహార విషయంలో భూ సర్వేలో నిబంధన మేరకు రిజిస్ట్రేషన్ ధరలకు అనుగుణంగా పరిహారం అదే విధంగాచర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రామాయంపేట బైపాస్ రోడ్డు విషయంలో నిర్వాసితుల సమస్యలను తెలుసుకుంటామని మీకున్న కష్టాలను తీర్చే విధంగా నియోజకవర్గ అభివృద్ధిలో మీ వెంట ఉండే పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, నేషనల్ హైవే ఈ ఈ బలరామకృష్ణ, డి ఈ అన్నయ్య, ఏఈ మురలీకృష్ణ రామాయంపేట తాసిల్దార్ రజని, సంబంధిత భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు ప్రణాళికలు

**ఇసుక సమస్యను అధిగమించేందుకు చర్యలు.. ఉప్పల్‌లో బొగ్గు నిల్వకు అవసరమైన భూసేకరణ**

**సింగరేణి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి**

భూపాలపల్లి, జనవరి 03 (నినాదం న్యూస్): భూపాలపల్లి ఏరియాలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి పక్కాగా ప్రణాళిక రూపొందించినట్లు ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి చెప్పారు. పట్టణంలోని సింగరేణి జీఎం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జీఎం మాట్లాడారు. ముందుగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్ నాయకులు, పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని అండర్ గ్రౌండ్ గనులలో గ్రేడియంట్ అధికంగా ఉన్నందున ఆశించిన మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడం లేదని, 1ఇన్5 గ్రేడియంట్ ఉన్నందున నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నామన్నారు. ఉపరితల గనులలో రానున్న రోజులలో ఉత్పత్తి సమస్యను అధిగమించడం కోసం ప్రణాళికలను సిద్ధం చేశామని, ఇందులో భాగంగా కేటీకే ఓసిపి-2, ఓసి -3 గనులలో ఓబీ పనులను విస్తారంగా చేపట్టడం కోసం అదనపు కాంట్రాక్టు పనులను అప్పగించడం కోసం సిద్ధంగా ఉన్నామన్నారు. భూగర్భ గనులలో కొరతగా ఉన్న ఇసుక సమస్యను తీర్చడం కోసం పిఓబీ ద్వారా ఇసుక



తయారు చేయుట జరుగుతుందని, రానున్న రోజులలో ఇసుక సమస్యను తీర్చడం కోసం మరో పిఓబీ ప్లాంటును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా భూపాలపల్లి ఏరియాలో బొగ్గు రవాణా సమస్య అధికంగా ఉందని, కేటీపీకి గతంలో మాదిరిగా రవాణా జరగడం లేదని, ఈ సమస్యను అధిగమించడం కోసం ఉప్పల్ యార్డులో పదివేల టన్నుల బొగ్గును నిలువ చేయడం కోసం అదనంగా రైతుల నుండి భూసేకరణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని గడ్డిగానపల్లి భూనిర్వాస్తులకు మూడు దఫాలుగా నష్టపరిహారం చెల్లించటంలో భాగంగా ఇప్పటికే మొదటి దఫలో నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులను జమ చేసామని, రెండవ దఫాలో రైతులకు డబ్బులను బ్యాంకులో వేయటం జరుగుతుందని, మిగిలిన వారికి త్వరలో నష్టపరిహారం అందిస్తామని చెప్పారు. ఓసి-3 పరిధిలోని కొండరాజు పల్లి నిర్వాసితులకు 124 కోట్ల నిధులను జమ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,అంతేకాకుండా గడ్డిగానిపల్లి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద రైతులకు త్వరలోనే నివేషణ స్థలాలను అందిస్తామని, అంతేకాకుండా నివేశిత స్థలాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. భూపాలపల్లి ఏరియా సింగరేణి కార్మికులకు ఖాళీగా ఉన్న క్వార్టర్లను ప్రతినెల పారదర్శకంగా కౌన్సిలింగ్ నిర్వహించి అందచేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి ఆసుపత్రిలో వైద్యుల కొరతను తీర్చడం కోసం చర్యలు తీసుకున్నామన్నారు. అంతేకాకుండా సింగరేణి ప్రభావిత ఏరియా నిరుద్యోగ యువత కోసం యజమాన్యం ఆర్డిఎస్డి సంస్థ సహకారంతో 36 విభాగాల్లో శిక్షణ ఇచ్చి అనంతరం స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని జి ఎం రహేశ్వర్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కవీంద్ర, ఏజీఎం జ్యోతి, ఏజెంట్ వెంకట్రామిరెడ్డి, పర్సనల్ మేనేజర్ మారుతి ప్రసాద్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళి మోహన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గుండు రాజు, పర్సనల్ ఆఫీసర్లు క్రాంతి కుమార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక రైతు కూలీలకు

# అండగా ఎర్రజెండా

**భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాలు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల జనవరి 03( నినాదం న్యూస్):** చేవెళ్ల మండలంలోని జాల గూడెం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి అంజిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని దేశ స్వాతంత్రం కోసం కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిన ఘనత ఒక్క సిపిఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు దేశంలో ఎన్నో రంగు రంగుల పార్టీలు పుట్టుకొస్తూ ఉంటాయి కనుమరుగై పోతుంటాయి కానీ సిపిఐ పార్టీ మాత్రం సృష్టి ఉన్నంత వరకు మనిషిలో రక్తం ఉన్నంతవరకు బతికే ఉంటుందని కష్టజీవులకు ఎండిన డొక్కలకు కార్మిక కర్షక రైతులకు అండగా ఉండి నిరంతరం వారి హక్కుల సాధనకై పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క గొప్పతనాన్ని గ్రామ గ్రామాన వాడవాడల తెలియపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి ఆశా వర్కర్ కళావతి విజయమ్మ లలిత యశోద సుగుణమ్మ వెంకటమ్మ ఏఐటీయూసీ మండల నాయకులు యాదగిరి శ్రీకాంత్ పెంటయ్య బీరప్ప సత్తయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## ముల్కనూర్‌లో ముగ్గుల పోటీలు



**భీమదేవరపల్లి జనవరి 3 (నినాదం న్యూస్):**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ములుకనూరు గ్రామ పంచాయితీ వద్ద శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ ఆర్.భవాని, ద్వితీయ ఎం.మానస, తృతీయ, కె.అర్చన, చతుర్ద ఎ.కోమల, పంచమ బహుమతులు ఎం.కావ్య గెలుచుకున్నారు. మండలంలో పలు గ్రామాల్లో రేపు ఎల్లుండి రంగుల కలయిక పోటీలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పూర్ణ చందర్, వివోఏలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు

# రైతులకు మేలు

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**





**చేవెళ్ల జనవరి 03( నినాదం న్యూస్):** ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని అస్పల్లిగూడ గ్రామంలో రైతు యాలాల శ్రీరాంరెడ్డి, రితిక్ రెడ్డి , ఎలుగంటి రాఘవరెడ్డి, ప్రతాప్ రెడ్డి తమ వ్యవసాయ క్షేత్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి తో కలిసి ఆయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల కోసం మామిడి, కూరగాయలు, పువ్వులు, అయిల్ పామ్ పంటల సాగుపై అవగాహన కల్పించిన్నట్లు తెలిపారు. పంటల ఉత్పత్తిని పెంచే విధానాలు, కొత్త వ్యవసాయ అవకాశాలను అన్వేషించడానికి రైతులు ముందుకు రావాలన్నారు. ఆయిల్ పామ్ ఒకసారి సాగుచేస్తే 30 యేళ్ల పాటు లాభాలు పొందవచ్చునన్నారు. మొక్కలు నాటడానికి ఈజీఎస్ పథకంలో కూలీలను వాడుకోవచ్చని, సబిడీస్పై పరికరాలు పొందవచ్చని చెప్పారు. సాగు చేసిన నాటి నుంచి మూడేళ్ల వరకు రూ.4,500 ల చొప్పున ప్రభుత్వం రైతు ఖాతాలో జమచేస్తుందని. నాలుగో ఏట నుంచి పంట దిగుబడులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలపై రైతులకు కీలకమైన సూచనలు, మార్గదర్శకాలు అందించామన్నారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, సుస్థిరంగా వ్యవసాయం సాగించడం సాధ్యమవుతుందన్నారు. రాయితీకి సంబంధించిన ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు డ్రీప్ ఇరిగేషన్ కు వివరాలను సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ మొక్కలు ఎకరాలకు రూ. 1160 రూపాయలు డీడీ రైపంలో చెల్లించాలన్నారు. ఎకరానికి 57 మొక్కలు కంపెనీ వారు రైతులకు అందజేస్తారని తెలిపారు. డ్రీప్ ఇరిగేషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం రాయితీ, బీసీ, ఓసీ రైతులకు 90 శాతం రాయితీ అందించడం జరుగుతుందన్నారు. ఇజ్రాయిల్ దేశంలో అక్కడి సాంకేతిక పద్దతులను రైతులకు వివరించారు. తక్కువ నీటి వనరులు కొద్దిపాటి భూముల్లో ఆధునిక పద్దతుల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తు అధిక దిగుబడులు పొందుతున్నారని అన్నారు. నీటి కోరత, కూలీల కొరతను అధిగమించి డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా ఆదునాతన యంత్రాలతో పంటలను పండించి ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. జిల్లా రైతులు కూడా ప్రభుత్వ సహకారంతో ఇజ్రాయిల్ తరహాలో పంటల సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇజ్రాయిల్ లో సాగు చేస్తున్న సాంకేతిక పద్దతులను, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పండ్లతోటల పెంపకంపై రైతులకు రాయితీ ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేడీఏ నర్సింహారావు, ఉద్యానవన శాఖ అధికారులు సురేష్,కిషణ్ రావు , ఎడీఏ సురేష్ బాబు, ఎంపీడీఓ అపర్ణ, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ మధు, వాల్యూయిల్ ఆండ్ గ్యాస్ సర్వీసెస్ సీఈఓ రామకృష్ణరెడ్డి, జిల్లా కో-ఆర్డినేటర్ ప్రమోద్, ఎఓ వెంకటేశం, హార్టికల్చర్' దికారిణి కీర్తి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మాజీ సర్పంచ్ లు ప్రతాప్ రెడ్డి , బండ మహేందర్ గౌడ్. రవీందర్ నాయక్, ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు దండు పీసరి వెంకట్ రెడ్డి, మంగలి చెన్నయ్య, బుచ్చయ్య, రాహుల్ గుప్త, సుభాష్, రెడ్డి చేవెళ్ల స్వామి, తదితరులున్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ తక్షణమే విడుదల చేయాలి

**-ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు**



**ఖమ్మం, జనవరి03( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగ సంస్థలలో నాసిరకం, నాసిరకం సరుకులు వాడటం మూలంగా విద్యార్థులు అస్వస్థతకు , ఫుడ్ పాయిజన్లకు గురవుతున్నారని పిడిఎస్యు జిల్లా నాయకులు అన్నారు. శుక్రవారం మహిళా కళాశాల ఎదుటధర్నా నిర్వహించారు. సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడు తూ మధ్య దళారులకు కాంట్రాక్టులు ఇవ్వడం మూలంగా నాసిరకం వంట సరుకులు సరఫరా చేయడంతో విద్యార్థులు ప్రాణాలను కోల్పోతు న్నారని. పదేండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షే మాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందని. ఫలితంగా ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని . కాంగ్రెస్ కూడా గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిస్తుం దని, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగంలో మౌలిక వసతులు కూడా కల్పించలేక పోయిందని. ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో, గురుకులాల్లో, కేజీబివి, మోడల్ స్కూల్ హాస్టల్ ,సంక్షేమ హాస్టల్స్ లో అస్వస్థతకు గురై మృతి చెందిన బాధ్యత కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని డిమాండ్ ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని వారు అన్నారు. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో PDSU నాయకులు రవికుమార్, సాగర్ భాను సంపత్ పాల్గొన్నారు.

**వినతి పత్రం అందజేసిన PDSU (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) ఖమ్మం జిల్లా కమిటీ.**

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశం PDSU ఖమ్మం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగ సంస్థలలో నాసిరకం, నాసిరకం సరుకులు వాడటం మూలంగా విద్యార్థులు అస్వస్థతకు , ఫుడ్ పాయిజన్లకు గురవుతున్నారని. మధ్య దళారులకు కాంట్రాక్టులు ఇవ్వడం మూలంగా నాసిరకం వంట సరుకులు సరఫరా చేయడంతో విద్యార్థులు ప్రాణాలను కోల్పోతున్నారని. పదేండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించిందని. ఫలితంగా ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని . కాంగ్రెస్ కూడా గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను అనుసరిస్తుందని, ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగంలో మౌలిక వసతులు కూడా కల్పించలేక పోయిందని. ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో, గురుకులాల్లో, కేజీబివి, మోడల్ స్కూల్ హాస్టల్ ,సంక్షేమ హాస్టల్స్ లో అస్వస్థతకు గురై మృతి చెందిన బాధ్యత కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని వారు అన్నారు. లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో PDSU నాయకులు రవికుమార్, సాగర్ భాను సంపత్ పాల్గొన్నారు

## జిల్లా పోటీలకు గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు



**భీమదేవరపల్లి జనవరి 3 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో శుక్రవారంఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎలక్యూషన్ మండల స్థాయి పోటీలు గట్ల నర్సింగాపూర్ పాఠశాలలో జరిగాయి. ఈ పోటీలలో ముల్కనూర్ మోడల్ స్కూల్, ముల్కనూర్ హై స్కూల్, కొత్తకొండ హై స్కూల్, గట్ల నర్సింగాపూర్ విద్యార్థులు పాల్గొన్నారు. గట్ల నర్సింగాపూర్ పాఠశాలలోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు, బొంతల సృజన, జే అఖిల, జి ఉత్తేజిత లు స్ట్రీమ్ వన్ విభాగంలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానలలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్ట్రీమ్ టు విభాగంలో మోడల్ స్కూల్ విద్యార్థులు అక్షయ, వి బ్లసీన ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఎలక్యూషన్ పోటీలలో స్ట్రీమ్ వన్ విభాగంలో సృజన, ఉత్తేజిత లు ఎంపికయ్యారు. స్ట్రీమ్ టు విభాగంలో ఉపన్యాస పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు జే.కార్తిక ప్రథమ స్థానం సాధించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గట్ల నర్సింగాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ భాగ్యలక్ష్మి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## పూలే స్ఫూర్తితో ఉపాధ్యాయులు విద్యను బోధించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, జనవరి 03 (నినాదం న్యూస్):** సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు ఉన్నత విద్యను అందించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల చదువు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రి బాయి పూలే అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినాన్ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మహిళల జీవితాల్లో గొప్ప మార్పు తెచ్చారని, నేడు దాదాపు 50 శాతంపైగా మహిళలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మగవాళ్ళకంటే ఏమి తక్కువ కాదని నేడు అన్ని రంగాలలో ఎన్నో ఉన్నత స్థానాలలో మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు ప్రారంభం నాడే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఇచ్చామని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 1 నుండి 10 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలను హాస్టళ్లుగా మార్చాలన్న ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రయివేటు కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానోదన అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. రానున్న రోజుల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరాలన్న లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అద్దె భవనాల్లో ఉన్న సంక్షేమ హాస్టళ్లుకు శాశ్వత భవనాలు నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మట్టిలో మాణిక్యాలను కలెక్టర్లుగా, ఎస్పీలుగా తీర్చిదిద్దాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ఆనాడే మహిళా విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి సావిత్రి బాబు పూలే అని అన్నారు. మహిళల పట్ల వివక్షత ఉన్న రోజుల్లో విద్య యొక్క ప్రాధాన్యతను గుర్తించి మహిళల కొరకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసిన మహాను బావురాలని కొనియాడారు. సావిత్రి బాయి జయంతి ని పురస్కరించుకుని ఆమె త్యాగానికి గుర్తింపుగా ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా అణగారిన వర్గాల మహిళలకు అక్షర జ్యోతి వెలిగించిన మహనీయురాలిని ఆశయాలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషమని ఇది మహిళలకు లభించిన గౌరవమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, కౌన్సిలర్లు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధిష్ఠానం పిలుపుతో ఒకటవుతున్న కాంగ్రెస్ నేతలు

**విభేదాలు విడిచి స్థానిక ఎన్నికల్లోఒకే తాటిపైకి**

**పినపాక నియోజకవర్గం మారనున్న ముఖచిత్రం**



**మణుగూరు జనవరి 3( నినాదం న్యూస్) :** క్రింది స్థాయి నుంచి పై స్థాయి వరకు నిత్యం విభేదాలతో వర్ధిల్లే కలహాల కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డి చికిత్స ప్రారంభించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలంతా ఒకే తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. పార్టీలో అతివాదులు, మితవాదులు అంత ఐక్యత రాగం ప్రకటించి ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో కింది స్థాయి నేతలు దగ్గర నుంచి పై స్థాయి నేతల వరకు ఉన్న విభేదాలకు చెక్ పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి మార్పులకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం. ఇతర పార్టీలో ఉన్న ఐక్యతను మనం ఎందుకు ఉండకూడదని భావంతో ముందుకు వెళ్లడంతో పార్టీలో గణనీయమైన మార్పు కనిపిస్తుంది. ముందుగా పినపాక నియోజకవర్గం నుంచి చికిత్సను మొదలుపెట్టినట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల ముందు అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీని విజయపథంలో నడిపించిన కార్యకర్తలు, నాయకులు మధ్య చిన్న చిన్న విభేదాలు పొర బచ్చాలు వచ్చినట్లుగా పార్టీ అధిష్టానంభావించింది. ఏడాది కాలంలో నియోజకవర్గంలో మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నేతలంతా అసంతృప్తి గాకొనసాగారు. పరిస్థితిని అంచనా వేసిన అధిష్టానం సీఎం రేవంత్ రెడ్డిని రంగంలోకి దింపినట్లు సమాచారం. దీంతో అధిష్టానం కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు చికిత్స ప్రారంభించింది. దీంతో మొట్టమొదటి ది పినపాక నియోజకవర్గం లో అసంతృప్తి నేతలు అంతా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు మద్దతు ప్రకటించారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పరిస్థితిని గమనించి ఒక్కసారిగాఉలిక్కిపడ్డాయి. సొంత కుటుంబంలోని ఒకే తల్లి బిడ్డల మధ్య విభేదాలు రావడం పార్టీ అధిష్టానం టీకప్పులో తుఫాన్ లాగా భావించింది. ఇతర పార్టీలలో ఏకపక్ష నిర్ణయాలు ఒంటెద్దు పోకడలు ఉంటాయని పార్టీ అధిష్టానం భావించింది. కాంగ్రెస్ పార్టీలో అందుకు విరుద్ధంగా నాయకులు కార్యకర్త అయినా తప్పు చేసేవాడిని నిలబెట్టే స్వేచ్ఛ స్వతంత్రం కాంగ్రెస్ పార్టీలో ఉంటుందని కాంగ్రెస్ పార్టీ హుందాగా ప్రకటించింది. ఈ స్వేచ్ఛ ఇతర పార్టీలో ఉండకపోవడం నిర్బంధ పార్టీలుగా గుర్తించింది. దీంతో పినపాక నియోజకవర్గం లో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ఉన్న అసంతృప్తి నేతలను పార్టీ అధిష్టానం ఐక్యంగా ఉండాలని సున్నితంగా హెచ్చరించినట్లు సమాచారం. దీంతో మణుగూరు పట్టణంలో ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాల సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గురజాల గోపి తన ఐక్యత రాగాన్ని ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను విమర్శించిన నేతలు పై భగ్గుమన్నారు. ఏడాది క్రితం అధికారం చేపట్టిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంతో నిబద్దతు గా నీతిగా నిజాయితీగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. అటువంటి నాయకుడు పై లేనిపోని అబండాలు వేసే నేతలకు ఆయనసురకలంటించారు. పినపాక నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఇసుకరీచులకు అనుమతులు ఇవ్వగా అవి ఇప్పుడిప్పుడే అనుమతులు ముగుస్తున్నాయని అన్నారు. కానీ ఎమ్మెల్యేపై లేని పోనీ బండాలు వేయడం మంచిది కాదు అని అన్నారు. ఇసుక కోరిలో లక్షల కోట్లు దండుకున్నారని అనడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. లేనిపోని అబండాలు వేసే నేతలు తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా అబండాలేసిన నేతలు తీరు మార్చుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కార్యకర్తలు నాయకులు ఒకే తాటిపైకి రావాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అండగా నిలిచి విజయపథంలో నడిపించాలని అని పిలుపునిచ్చారు. పార్టీలో ఒకరి మధ్య ఒకరికి పొంతన లేకుండా నాయకులు విభేదాలు విడిచి ఒకే తాటి మీదకు వచ్చి ఒక తల్లి బిడ్డలుగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతోమంది నేతలకు రాజకీయాల్లో లైఫ్ ఇచ్చిన పార్టీగా మారిందని ఆయన అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసే వారిని విడిచి పెట్టేది లేదని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.